జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 17 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## కుల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి*

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వివిధ కారణాలవల్ల పాల్గొనని వారికోసం తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ .సత్య ప్రసాద్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు(12 రోజుల పాటు) ఈ సర్వే కొనసాగనుందని తెలిపారు. ఈ సర్వేలో మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉండడం, వివిధ కారణాలవల్ల వివరాలు ఇవ్వని వాళ్లు మాత్రమే ఈ సర్వేను వినియోగించుకోవాలని తెలిపారు. 1.సర్వే కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...



- ఆదివారమే అనుకూలంగా అక్రమంగా మట్టి తరలింపు
- అక్రమాన్ని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేసిన విలేకరిపై దాడి

# రెచ్చిపోయిన... మట్టి మాఫియా..

2 లో..

◆ రామగిరి, ప్రజాజ్యోతి

**ఆదివారన్నీ అనుకూలంగా మార్చుకున్న మట్టి మాఫియా రెచ్చిపోయింది. అక్రమ మట్టి రవాణాను వెలుగులోకి తెచ్చిన విలేకరి పై దాడికి తెగబడింది. నానా దూర్భాషాలాడుతూ విలేకరిపై దాడికి దిగిన ఘటన ఆదివారం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో జరిగింది.**

### గిరిజనుల పండగ అంటే
## మనందరి పండగ



*ధర్మపురి (ఫిబ్రవరి 16) ప్రజాజ్యోతి:*

గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా ఆదివారం రోజున ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని సేవలాల్ మహా రాజ్ ను ప్రభుత్వ విప్-ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొన్నరు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని, వారి జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవలాల్ జయంతి సందర్భంగా ఆదివారం రోజు సెలవును ప్రకటించి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అట్టి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయం అని, ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ గిరిజనుల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,గిరిజనుల పండగ అంటే మనందరి పండగ అని,ఈ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సేవలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం పూర్తి చేయడంలో నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులను సేవలాల్ మహారాజ్ తో పోల్చడం సరైన పద్ధతి కాదని, సేవలాల్ కరుణ కటాక్షాలు,ఆశీర్వాదాలు మన ప్రాంత ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల మార్కెట్ చైర్మెన్,డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జగిత్యాల జిల్లాకు చెందిన మహిళ మృతి

*ధర్మపురి (ఫిబ్రవరి 16)ప్రజా జ్యోతి :*

మధ్యప్రదేశ్ లోని రేవా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వెంగళ ప్రమీల (58) రోడ్డు ప్రమాదంలో గాయపాడు చికిత్స పొందుతూ మృతి చెందారు.కుటుంబ సభ్యులతో కలిసి రెండు కార్ల లో ఉత్తర ప్రదేశ్ కుంభమేళాకు వెళ్లి వస్తుండగా ఒక కారుకు ప్రమాదం జరిగింది. చికిత్స పొందుతూ ప్రమీల మృతి చెందింది. ప్రమీలకు ఇద్దరు కుమారులు ఉన్నారు.ప్రమీల గోదావరి నది తీరాన కొబ్బరికాయలు అమ్ముతూ జీవనం సాగిస్తుంది.ఇటీవలనే భర్త గుండెపోటుతో మృతి చెందాడు.



## అట్టహాసంగా సన్రైజ్ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

**అత్యాధునిక పరికరాలతో 150పడకల సామర్థ్యం**

**ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి ఆధునిక వైద్యశాల**

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ నగరంలో సన్రైజ్ ప్రైవేట్ ఆసుపత్రి నూతన భవనాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సన్రైజ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సురేష్, ఆసుపత్రి యజమాన్యంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బండి సంజయ్కుమార్ మాట్లాడుతూ ఆధునిక పరికరాలతో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పర్చడం సులభతరం I అవుతుందని, ప్రైవేట్ వైద్యశాలలో పేద ప్రజలకు కూడా వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. 10మంది యువ డాక్టర్స్ కలిసి కరీంనగర్లో అత్యాధునిక వైద్యశాలగా సన్రైజ్ ఆసుపత్రిని

మిగతా 2 లో...



# ఘనంగా మాజీ మంత్రి 50 వసంతాల పెళ్లిరోజు

### అభిమానుల మధ్య మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ శ్యామలదేవి దంపతుల 50వ పెళ్లి రోజు వేడుకలు

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని మాజీ మంత్రి వర్యులు గొడిసెల రాజేశం గౌడ్ శ్యామల దేవి దంపతుల 50 వసంతాల పెళ్లిరోజును తన నూతన భవనంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నా రు. అర్చకులు వేద మంత్రాలతో అక్షంతలు వేసి ఆయురోగ్యాలతో ఉండాలని ఆశీర్వాదం చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు అభి మానులు అధిక సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడుకు కోడలు గొ డిసెల రణధీర్ విజయలక్ష్మి , జి.ఆర్. దేశాయ్ మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పుల్లూరి సత్యనారాణ, మాజీ ఎంపీపీ పాలెపు రాజు, అద్వకెట్ చంద్ర ప్రకాష్,గంగిపెల్లి శేఖర్, గంగిపేల్లి వేణుమాధవ్, మాజీ కౌన్సిలర్ ఎలా మాద్రి సంధ్యారాణి కిషోర్, అక్కినపల్లి కాశీనాథం, పెదం చిన్న



గంగాధర్, పవన్, గర్ష కుర్తి శంకర్, సల్లురి రాజా గౌడ్,కోటగిరి సాగర్ గౌడ్ గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, పాత్రికేయులు గుడిసెల రమేష్ మల్యాల సతీష్ కుమార్, గర్వందుల రమేష్ గౌడ్, చెప్యాల రాజశేఖర్, అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రవి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:*

జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లో సాయి డిజిటల్ అధినేత మచ్చ రవి గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## అట్టహాసంగా సన్రైజ్ ఆసుపత్రి నూతన భవనం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. చుట్టు పక్కల జిల్లాల నుండి కరీంనగర్ కేంద్రంగా ఎమర్జెన్సీ వైద్యానికి అందుబాటులో సన్రైజ్ ఆసుపత్రి ఉండడం శ్రేయస్కరమన్నారు. ఎమర్జన్సీ వైద్యానికి హైదరాబాద్ లాంటి దూరపు పట్టణాలకు వెళ్లడం కంటే కరీంనగర్లోనే సమీప ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందన్నారు. ఎమర్జెన్సీ వైద్యాన్ని అందించి ప్రత్యేకతతో ప్రజల ప్రాణాలను కాపాడడానికి యువ వైద్యులు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇది కరీంనగర్ ప్రజలకు సమీ జిల్లాలైనా ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న వైద్యులకు, యాజమాన్యానికి కేంద్ర మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వైద్యానికి అందుబాటులో సన్రైజ్ ఆసుపత్రి ఉండడం శ్రేయస్కరమన్నారు. ఎమర్జన్సీ వైద్యానికి హైదరాబాద్ లాంటి దూరపు కు వెళ్లడం కంటే కరీంనగర్లోనే సమీప ప్రజలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందన్నారు. ఎమర్జెన్సీ వైద్యాన్ని అందించి ప్రత్యేకతతో ప్రజల ప్రాణాలను కాపాడడానికి యువ వైద్యులు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇది కరీంనగర్ ప్రజలకు సమీప జిల్లాలైనా ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఆసుపత్రిని ప్రారంభిస్తున్న వైద్యులకు, యాజమాన్యానికి కేంద్రమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ష్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సన్రైజ్ హాస్పిటల్స్ ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతుందని, అద్వితీయ సేవలకు కేరాఫ్ గా నిలిస్తుందన్నారు. ప్రజా ఆరోగ్య సేవలకు కొత్త ఒరవడి సృష్టించి అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచ స్థాయి ఆరోగ్య రక్షణను అందించేందుకు కరీంనగర్ కేంద్రంగా వైద్యశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే క్ష్యమన్నారు. కరీంనగర్ పట్టణంలో ఆదర్శనగర్ బోర్డు వద్ద నూతనంగా నిర్మించిన ఈ ఆసుపత్రిని 150పడకలతో వైద్యసేవలు అందించడానికి 1గంటలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే రంగుల కమలాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె సురేష్, ఎన్ ప్రవీన్సింగ్, డాక్టర్ కొండపాక కిరణ్, డాక్టర్ వెంకట్రెడ్డి, డాక్టర్ దామోదర్, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ వంశీధర్, డాక్టర్ రాము, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ భువనేశ్వర్రావు, డాక్టర్ బీటి కార్తీక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన మట్టి మాఫియా

*రామగిరి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):*

ఆదివారన్నీ అనుకూలంగా మార్చుకున్న మట్టి మాఫియా రెచ్చిపోయింది. అక్రమ మట్టి రవాణాను వెలుగులోకి తెచ్చిన విలేకరి పై దాడికి తెగబడింది. నానా దూర్భాషాలాడుతూ విలేకరిపై దాడికి దిగిన ఘటన ఆదివారం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న ది క్రైం న్యూస్ దినపత్రిక విలేఖరైన పోలు.మధుకర్ బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని, మట్టిని తరలిస్తున్న వాహనాల సంబంధించిన సమాచారాన్ని సేకరించి, అధికారుల దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేయగా, విషయం తెలుసుకున్న ఆ మట్టి తరలింపు మాఫియా కు చెందిన బేతి.కనకయ్య, దాడికి దిగబడినట్లు మధుకర్ తెలిపాడు. ప్రభుత్వ సెలవు దినమైన ఆదివారం రోజునీ, మట్టి మాఫియా తనకు అనుకూల రోజుగా మలుచుకుని, యదేచ్చగా అక్రమ మట్టి తరలింపు జరుపుతున్నారనే నమ్మదగిన సమాచారంతో, వాస్తవలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ రవాణా అరికట్టాలని తన విధిని నిర్వర్తించిన విలేఖరి పై జరిగిన దాడితో, మట్టి మాఫియా ఏ స్థాయిలో తన పోకడను కొనసాగిస్తుందో అవగతం అవుతున్నదని, అంతటి తోనే ఆగకుండా.., సంబంధిత అధికార యంత్రాంగం తన స్థాయిలో పని చేయకపోవడం వల్లే అక్రమ మట్టి రవాణా మాఫియా దాడులకు దిగే స్థాయిలో పాతుకపోయిందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా విలేకరిపై దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, ప్రతినిధులు, విద్యావంతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111 ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుందని తెలిపారు . ఇప్పటి వరకు సర్వేలో నమోదు కాని కుటుంబం తరపున కుటుంబ పెద్ద లేదా కుటుంబంలోని ఒకరు మాత్రమే కాల్ సెంటర్ కు కాల్ చేసి వారి వివరాలు ఇవ్వాలని కోరారు . ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్, అడ్రస్ తో పాటుగా పోస్టల్ పిన్ కోడ్ నెంబర్ ను తెలియజేయాలని సూచించారు.ఆ వివరాల ద్వారా డేటా బేస్ తో సరిచూసుకొని సదరు కుటుంబం సర్వేలో పాల్గొనలేదని నిర్ధారించుకొని కాల్ సెంటర్ సిబ్బంది స్థానిక ఎన్యూమరేటర్లకు సమాచారం ఇస్తారు. ఎన్యుమరేటర్లు కాల్ సెంటర్ వివరాల ద్వారా ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి సర్వే వివరాలు నమోదు చేస్తారని తెలిపారు . 2.ఇంతకుముందు సర్వేలో పాల్గొనని వారు నేరుగా ప్రజా పాలన సేవ కేంద్రాల్లోనూ సంప్రదించవచ్చని,పట్టణ ప్రాంతాల్లో అయితే మున్సిపల్ కార్యాలయాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎంపీడీవో కార్యాలయాలలో ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు . అక్కడి సిబ్బంది వివరాలను సేకరించి సర్వేలో నమోదు చేస్తారని తెలిపారు. 3.ఆన్లైన్లో నుండి సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకుని వివరాలు నింపి ఆ ఫారాన్ని నేరుగా ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇవ్వవచ్చుని తెలిపారు. https://seeepcsurvey.cgg.gov.in లాగిన్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు . పై మూడు పద్ధతుల ద్వారా ఇదివరకు వివిధ కారణాల వల్ల సర్వేలో నమోదు కాని వారు రీ సర్వేలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## జగిత్యాల పట్టణ వర్తక సంఘ సభ్యులకు మనవి

*జగిత్యాల, ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి:*

గత రెండు రోజులుగా కొంతమంది ప్రభుత్వాధికారులమని మున్సిపల్ అధికారులమని వివిధ హోదాలను తెలియజేస్తూ వ్యాపార సోదరులను వివిధ లైసెన్సుల పేరిట భయభ్రాంతులను గురిచేయుచున్న విషయము వర్తక సంఘ దృష్టికి వచ్చినది అని ఈ విషయం పై సంబందించిన అధికారులను సంప్రదించినప్పుడు ఆ అధికారులు మేము ఎవరికీ కూడా ఎలాంటి ఫోను కాల్స్ భయభ్రాంతులను గురి చేసే విధంగా చేయలేదని తెలిపారు కావున ఇట్టి విషయంపై సమస్త వర్తకులకు తెలియజేస్తూ తప్పుడు ఫోను బెదిరింపులకు ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కాకూడదని ఎవరైనా అధికారుల పేరు చెప్పినప్పుడు మీరు వెనువెంటనే అట్టి అధికారిని సంప్రదించగలరు అని తెలిపారు మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే సంఘము పూర్తి స్థాయిలో మీ వెన్నంటి ఉంటుందని ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్ గుప్తా తెలియ చేశారు.

## నేడు జగిత్యాల జిల్లాలో ప్రజా వాణి రద్దు

*జగిత్యాలటౌన్, ఫిబ్రవరి16,ప్రజాజ్యోతి:*

జగిత్యాల జిల్లా లోనిజగిత్యాల కలెక్టరేట్ లో సోమవారం నాడు (17.2. 2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## మున్నూరు కాపు వర్తక సంఘము డైరీ ఆవిష్కరణ





*జగిత్యాల, ఫిబ్రవరి16 ,ప్రజాజ్యోతి:*

జగిత్యాల జిల్లా మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన డైరీని కమిటీ సభ్యులు మరియు డైరికి సహకరించన వారితో కలిసి ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన నలువాల తిరుపతి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి జంగిలి రవికుమార్ మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, బందారి రాజ్ కుమార్, వంగల రమేష్,బిజేపి పట్టణ అధ్యక్షులు,కొక్కు గంగాధర్ నలవాల తిరుపతి బైరం హరికిరణ్, పాము సత్యం ములాసపు రాజన్న,ఎర్రం చందు, సిరిపురం రాజేశం భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ అత్తినేని రవి కోశాధికారి తూము గంగాధర్ సహాయ కార్యదర్శిలు సమిండ్ల చిరంజీవి,బూసి రమేష్, డైరెక్టర్స్ న్యాలం రవీందర్, కొక్కు రవి మరియు తిరుపురం సాయి, తిరుపురం రాంచందర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాటేతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

## గ్లోబల్ ఫోటో కరాటే జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్




**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**

గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ ఆదివారం రాజన్న సిరిసిల్ల పట్టణంలోని కృష్ణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మార్షల్ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్షిప్ కరాటే పోటీలలో గ్లోబల్ ఫోటో కరాటే ఇండియా విద్యార్థుల ప్రతిభ చాటారు.12 సంవత్సరాల కేటగిరిలో శ్రీ వెన్నెల గోల్డ్ మెడల్, 8సంవత్సరాల విభాగంలో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్,15 సంవత్సరాల విద్యార్థినీల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ కేటగిరి లో కటాస్ లో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జున్ను కావ్య గోల్డ్ మెడల్, 13సంవత్సరాల విభాగంలో కటాస్ లో పి అను శ్రీ సిల్వర్ మెడల్,10 సంవత్సరాల విభాగంలో కేటగిరి, సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విద్యార్థుల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ రంగాపూర్ గ్రామానికి సి హెచ్ ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్,11సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించి ఈ ప్రాంతానికి 7 గోల్డ్ మెడల్స్ ఒకటి సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రస్థాయి మార్షల్ కరాటే పోటీలలో పథకాలు సాధిం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మకైర్యంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాదని అన్నారు.. విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నేస్తున్నటువంటి ఎస్కే జలీల్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, యాదిగిరి నాయక్ ప్రముఖ వ్యాపారవేత్త మొహమ్మద్ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ. అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ తౌఫిక్ న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డైరెక్టర్ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు,గ్లోబల్ షో టో ఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ తులసి లక్షణామూర్తి. తదితరులు అభినందించారు.

# ఆన్నా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాముహిక వివాహాలు

**11జంటలకు అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు.**

**నాన్న పేరు మీద సేవలు చేయడం గొప్ప విషయం.**

**ముఖ్యఅతిథిగా హాజరైన వొడితల ప్రణవ్**

**అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు.. పత్తి కృష్ణారెడ్డి**





**జమ్మికుంట, ఫిబ్రవరి16, ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్మి దేవస్థానం ప్రాంగణంలో అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 11 జంటలకు ఆదివారం ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించారు.. ఈ వివాహ వేడుకలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ పిసిసి మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి వారి నాన్న ఆశయాలను నెరవేర్చుటకు ప్రస్తుత సామూహిక వివాహాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని భవిష్యత్తులో నియోజకవర్గంలోని నిరుపేదలకు అండగా నిలుస్తూ మరెన్నో కార్యక్రమాలు చేస్తూ పేద కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు అనంతరం అతి కృష్ణారెడ్డి –అనిత దంపతులను శాలువతో సత్కరించి అభినందించారు.

**పేద వాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు.. పత్తి కృష్ణారెడ్డి**

పేదవాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు చేస్తామని పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి అన్నారు.. 11 జంటలకు సామూహిక వివాహాల కోసం పట్టు వస్త్రాలు అందించి, పెండ్లికి కావలసిన వివిధ రకాల వసతులను కల్పించి వారి వివాహాలు ఘనంగా నిర్వహించామని అన్నారు.. అన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగానే నిరుపేద కుటుంబాల నుంచి ముందుకు వచ్చి పేర్లు నమోదు చేసుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణంలో కళ్యాణం వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఉచిత అంబులెన్స్ సౌకర్యంతో పాటు, వేసవి దృష్ట్యా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేస్తామని, పెద్ద పెద్ద గ్రామాలకు ఫిజర్ బాక్స్, అందిస్తామని తెలిపారు. ట్రస్టు ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులకు, వివాహ వేడుకలకు హాజరైన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అలేటి రక్షిత్‌ను అభినందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్

**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:**

డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామానికి చెందిన అలేటి రక్షిత్ (తండ్రి జనార్ధన్) జేఈఈ మైన్స్‌లో 98.08% (164/300 స్కోర్) సాధించి గొప్ప విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్ నిజాంపేటలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్న రక్షిత్ తన కష్టపడే స్వభావం, పట్టుదలతో తన కుటుంబానికి, గ్రామానికి మొత్తం ఇబ్రాహీంపట్నం మండలానికి గర్వకారణంగా నిలిచినాడు.మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి వ్యక్తిగతంగా రక్షిత్‌ను అభినందిస్తూ, మరింత విజయాలను సాధించేందుకు పురోగమించాలని ప్రోత్సహించారు. గ్రామ యువత రక్షిత్‌ను ఆదర్శంగా తీసుకొని విద్య, భవిష్యత్ నిర్మాణంపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. రక్షిత్ విజయం నిరూపించేది ఏంటంటే, పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమే. గ్రామ యువత అందరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును విద్య ద్వారా తీర్చిదిద్దుకోవాలి,రక్షిత్ భవిష్యత్ కార్యాచరణకు పోలీసులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామం నుండి మరింత మంది విద్యార్థులు అతడి మార్గంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తు. మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపినారు.




# పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన నినాదం హుజరాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయితా రాధాకృష్ణ మాతృమూర్తి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ దొంత రమేష్, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి వారిచిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.. ఆదివారం రాధాకృష్ణను వారి స్వగ్రామం విలాసాగర్ లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ రాజలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కవ్వంపల్లి, వొడితల ప్రణవ్



**జమ్మికుంట,ఫిబ్రవరి16( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట 14వ వార్డులో గల జార్ఖండ్ రాష్ట్రం డుమ్మ జిల్లా కలెక్టర్ దొడ్డె ఆంజనేయులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మనకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని సాధనంగా ఇంట్లోకి ఆహ్వానించారు.. దొడ్డే పోచయ్య మెమోరియల్ ట్రస్ట్ లోగోను వారు ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ





**కొడిమ్యాల,ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి ):**

టీయూడబ్ల్యూజే హెచ్ 143 కొడిమ్యాల మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు.జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూర్ల రమేష్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి,జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బర్ల నరేష్,కోశాధికారి కల్లెపెల్లి రమేష్, సభ్యులు గుండు శేఖర్,కొల్లూరి రవీందర్,చొక్కాల మహిపాల్,దీకొండ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల చూపు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వైపు

## విద్యారంగంలో ఆయన అందించిన సేవలు మరువలేనివి



**కొడిమ్యాల,ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి ):**

జాతీయస్థాయిలో కొడిమ్యాల మండలానికి వన్నెతెచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కొడిమ్యాల పిఎన్ఆర్ టీం పిఆర్ఓ రేకులపల్లి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పూడూరు, అప్పారావుపేట గ్రామాలలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పరిచయం అక్కర్లేని వ్యక్తని,ఎంతో కష్టపడి ఎదిగిన విద్యారంగంలో ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు.అనేక విద్య సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యో గ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ ఇంటింటా ప్రచారం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీం విఎన్ఆర్ సభ్యులు శివ,మనోజ్,సతీష్,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ



**ధర్మపురి (ఫిబ్రవరి 16)ప్రజా జ్యోతి :**

ఆదివారం రోజు ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ గుగులోత్ రవి సతీసమేతంగా వచ్చి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చినారు.తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీ నివాసాచార్యులు,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు నేరెళ్ల విజయ్,సముద్రాల వంశీకృష్ణ,సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ మున్సిపల్ వారి ప్రకటన

**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి16,ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణ ప్రజలకు, దుకాణదారులకు తెలియజేయునది జగిత్యాల మున్సిపల్ కి చెల్లించవలసిన ట్రేడ్ లైసెన్స్ సంబంధించిన ఫీజులు కేవలం మీ సేవ ద్వారానే దరఖాస్తు సమర్పించి కేవలం మీ సేవ/ఆన్లైన్ ద్వారానే రుసుము చెల్లించి దరఖాస్తులు మున్సిపల్ ఆఫీస్ నందు సమర్పించవలెను అని కమిషనర్ తెలిపారు కొందరు వ్యక్తులు ఫోన్ నెం.6300805117 మరియు ఇతర ఫోన్ నెంబర్స్ ద్వార మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది పేరు తో సంబంధిత దుకాణము పేరు మరియు యజమాని పేరు తెలియజేస్తు దుకాణ యజమానులకు నేరుగా ఫోన్ చేసి ఫోన్ పే, జి పే ఆన్లైన్ ద్వారా డబ్బులు చెల్లించమని మోసం చేస్తున్నారు అని తెలిసిందిపట్టణ ప్రజలు ఇట్టి విషయములో జాగ్రత్త వహించి ట్రేడ్ లైసెన్స్ సంబంధించి నటువంటి కేవలం మీసేవ/ ఆన్లైన్ ద్వారా నే చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ తెలిపారు

# జగిత్యాలలోని లక్ష్మి గణేష్ ఆలయం, శక్తి గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు

**జగిత్యాల, టౌన్ ఫిబ్రవరి16, ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులోని లక్ష్మి గణేష్ ఆలయం తో పాటు హౌసింగ్ బోర్డులో గల శక్తి గణపతి అలయంలలో సంకట హర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మి గణేష్ ఆలయంలో భక్తుల చే హోమం , సంకట హర పూజ జంటలచే నిర్వహించారు విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసారు సంకట హర చతుర్థి సందర్భంగా ఉపవాసం ఉన్న వారందరికీ రాత్రి 9గం 48నిముషాలకు అన్న ప్రసాద వితరణ చేశారు .సంకట చతుర్థి పూజ విశేశాన్ని ఆలయ పూజారి రామానుజ ప్రణయ్ కుమారచార్యులు క్రింది విధంగా వివరిస్తూగణపతి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితి తిది. అయితే ఈ చవితి లేదా చతుర్థి పూజ ను రెండు రకములుగా ఆచరించెదరు. మొదటిది వరదచతుర్థి, రెండవది సంకష్టహర చతుర్థి అమావాస్య తరువాత వచ్చే చతుర్థిరోజున చేసే వ్రతంను వరదచతుర్థి అని, పౌర్ణమి తరువాత వచ్చే చతుర్థిరోజున చేసే వ్రతంను సంకష్టహర చతుర్థి సంకటహర చతుర్థి వ్రతం అంటారు. ఇందు లో వరదచతుర్థి ని వినాయక వ్రతం గా దీనిని వినాయక చవితి రోజున ఆచరించెదరు. సంకటములను తొ లించే సంకట హర చతుర్థి వ్రతం ను మాత్రం ఆలంబనంగా ఆచరిస్తూ ఉంటారు.ఒకవేళ సంకష్ట హర చతుర్థి మంగళవారం కాని వస్తే దానిని అం గారక చతుర్థి అని అంటారు.



అలా కలిసి రావడం చాలా విశేషమైన పర్వదినం అని తెలిపారు అంగారక చతు ర్థి నాడు సంకటహర చతుర్థి వ్రతం ఆచరించడం వల్ల జాతకములోని కుజదోష సమస్యలు తొలగడంతో పాటుగా, చేసే పనులలో సంకటములన్నీ తొలగి సఫలత చేకూరునని ప్రతీతి ప్రతిమాసం కృష్ణపక్షంలో అనగా పౌర్ణమి తరువాత 3, 4 రోజు ల్లో చవితి వస్తుంది. ప్రదోషకాల సమయమునకు (సూర్యాస్తమయ సమయంలో) చవితి ఎప్పుడు వుంటుందో ఆ రోజున సంకష్టహర చవితిగా పరిగణించాలి. అయితే రెండు రోజులు ప్ర దోష సమయంలో చవితి ఉండటం సాధారణంగా జరగదు. ఒక వేళ ఎప్పుడైనా అలా జరిగితే రెండవ రోజు న సంకటహర చవితిగా గమనించాలి.

**సంకటహర చతుర్థి , వ్రత పూజా విధానం ...**

సంకష్టహరచవితి వ్రతాన్ని 3, 5, 11 లేదా 21 నెలలపాటు ఆచరించాలి ఈ వ్రతాన్ని బహుళ చవితి నాడు ప్రారంభించాలి వ్రతాచరణ రోజున ప్రాతఃకాలమే శిరస్సున స్నానం చేసి, తరువాత గణపతిని పూజించాలి అరమీటరు పొడవు ఉన్న తెలుపు లేదా ఎరుపు రవికల గుడ్డముక్క తీసుకుని వినాయకుడి ముందు పెట్టి దానిని పసుపు, కుంకుమలతో అలంకరణను చేయాలి మనస్సులోని కోరికను తలచుకొని మూడు గుప్పిళ్ళ బియ్యాన్ని గుడ్డలో వేసిన తరువాత తమలపాకులో రెండు ఎండు ఖర్జూరాలు, రెండు వక్కలు, దక్షిణ పెట్టి మనసులోని కోరికను మ రొక సారిత ల చుకునిమూట క ట్టాలి. స ంక ట నాశన గణేశ స్తోత్రం, సంకట హర చతుర్థి వ్రత కథను చదవవలెను. ఆ మూటను స్వామి ముందు పెట్టి ధూపం వెలిగిం చి కొబ్బరికాయ లేదా పళ్ళు స్వామికి నివేదించాలి. తదుపరి గణపతి ఆలయానికి వెళ్ళి 3 లేక 11 లేక 21 ప్రదక్షిణాలు చేయాలి. శక్త్యానుసారము గరిక పూజను కాని, గణపతి హోమమును కాని చేయిన్చుకోనవచ్చును. సూర్యాస్తమయం వరకూ పూజ చేసిన వినాయకుడిని కలపరాదు. సూర్యుడు అస్తమించిన తరువాత స్నానం చేసి దీపం వెలిగించి తిరిగి వినాయకుడికి లఘువుగా పూజ చేయాలి. నియమం పూర్తయిన తరువాత వినాయకుడికి కట్టిన ముడుపు బియ్యంతో పొంగలి చేసి స్వామికి నివేదించి సాయంత్రం తినాలి అని పండితులు వివరించారు.

# గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి మంత్రపుష్పం

**ధర్మపురి (ఫిబ్రవరి 16)ప్రజా జ్యోతి :**

ఆదివారం రోజు సంకష్టహర చతుర్థి సందర్భంగా ధర్మపురి పుణ్యక్షేత్రం లో శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయం అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గల గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించబడినది.ఈ కార్యక్రమములో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథ శర్మ,ద్యావళ్ల సాయికుమార్,అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.





# పోచమ్మ తల్లికి చలి బోనాలు

**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలో ని అచ్చ బండ పోచమ్మ, గాజులపోచమ్మ ఆలయంలో భక్తులు బోనాలు సమర్పించారు ఆ పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించారు ప్రజలందరినీ చల్లగా చూసే అమ్మ పోచమ్మ తల్లి తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలలో పల్లెలలో గ్రామ దేవతగా కొలుస్తారు ఈ పోచమ్మ తల్లిని వివిధ రకాలుగా కొలుస్తుంటారు పోషమ్మ, నల్ల పోషమ్మ, పోసేమ్మ అని పిలుస్తుంటారు చిన్న పిల్లలకు కానీ పెద్దలకు తట్టు పోయడం అంటే శరీరంలో చిన్న చిన్న పొక్కులు ఏర్పడుతాయి పోచమ్మ తల్లి అనుగ్రహం లేకపోతే పిల్లలకు చిన్న అమ్మవారు, పెద్ద అమ్మవారు తట్టు వచ్చింది ఖ్ని భావిస్తూ వుంటారు ఏ సమయంలో పిల్లలు చలి జ్వరాలు తో బాధపడుతుంటారు పోచమ్మ తల్లికి నైవేద్యంను పెట్టి అమ్మ అనుగ్రహముగా యాప కొమ్మలు తెచ్చి పిల్లల శరీరానికి రాస్తారు గదులలో అంతటా వేప మండలు పరిచి అమ్మను కొలుస్తారు జ్వరాన్ని , ఆరోగ్యాన్ని అందరినీ చల్లగా చూసే తల్లి అందరూ తమ ఇంటి దేవత గా,గ్రామ దేవతగా పూజించుకుంటారు ప్రతి సంవస్త్రం ఆషాడ, శ్రావణ మాసాలలో నే కాకుండా చలి



కాలంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు

# విన్నపించుకున్న గాని... పట్టించుకోని అధికారులు

**జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 16,(ప్రజాజ్యోతి ).**

జగిత్యాల పట్టణంలోని 25వ వార్డ్ తులసి నగర్ లో రహదారి ప్రక్కనే ఉన్న డ్రైనేజ్ యొక్క ఛాంబర్ గత కొన్ని రోజులుగా ఓపెన్ చేసి ఆ ఛాంబర్ ను అలాగే వదిలేయడం జరిగింది అని 13 తేదీ గురువారం రోజున పత్రికలో కనిపించవా... కావాలని వదిలేశారా.. అనే ప్రచురమైన విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి అలాగే వార్డు జవాన్ దృష్టికి తీసుకెళ్లిన ఆ జవాన్ సాయంత్రం వరకు ఆ డ్రైనేజీపై చాంబర్ వేపిస్తా అని చెప్పాడు, కానీ ఆ చాంబర్ మాత్రం అలాగే ఉంది. అధికారుల దృష్టికి ఎన్ని సమస్యలు తీసుకొచ్చిన సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి కానీ సమస్యలు మాత్రం పరిష్కారాలు కావడం లేదు. మున్సిపల్ అధికారులకు హౌస్ టాక్స్ రికవరీ లో ఉన్న శ్రద్ధ వార్డులలో ఉన్న పలు సమస్యల గురించి అయితే పట్టింపు లేదు.ఇది మున్సిపల్ వారి పని తీరు.

